సాక్షి
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు
గురువారం । 11 । మే । 2023



శాస్త్రోక్తంగా అంకురార్పణ

జొన్నవాడలో వెలసిన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు బుధవారం అంకురార్పణను శాస్త్రోక్తంగా నిర్వహించారు. 8లో



బంగారం ధరలు

24 క్యారెట్లు (10గ్రాములు)	రూ.63,390
22 క్యారెట్ల ఆర్నమెంట్ (1 గ్రా)	రూ.5,693
3 శాతం జీఎస్టీతో	రూ.5,864
సవర (8 గ్రా)	రూ.46,912

గరిష్టం/కనిష్టం
38.5 /28.2

వాతావరణం

బుధవారం గాలిలో 61 శాతం తేమ ఉంది. గురువారం ఉష్ణోగ్రతలు పెరుగుతాయని, ఉక్కపోత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

న్యూస్‌రీల్

సోమశిలలో 48.280 టీఎంసీలు



చేజర్ల(సోమశిల): సోమశిల జలాశయంలో బుధవారం సాయంత్రానికి 48.280 టీఎంసీల నీరు నిల్వ ఉంది. పైతట్టు ప్రాంతాల నుంచి 181 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. కాగా పెన్నార్ డెల్టాకు 2,450 క్యూసెక్కులు, ఉత్తర కాలువకు 250, దక్షిణ కాలువకు 50, కండలేరుకు 300 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయంలో నీటి మట్టం 96.000 మీటర్లు ఉంది.

ఒకటో తరగతిలో చేరికకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నెల్లూరు(టౌన్): విద్యాహక్కు చట్టంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశానికి అర్హులైన పేద విద్యార్థులు ఈనెల 15వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని డీఈఓ గంగాభవాని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని వార్డు గ్రామ సచివాలయాల్లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తారని తెలియజేశారు.

15న మత్స్యకార భరోసా నగదు జమ

నెల్లూరు(సెంట్రల్): మత్స్యకార భరోసా పథకానికి సంబంధించి జిల్లాలోని లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో ఈనెల 15వ తేదీన ప్రభుత్వం నగదు జమ చేస్తుందని మత్స్య శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 12,534 మంది మత్స్యకార భరోసా కోసం దరఖాస్తు చేసుకున్నారని, కాగా అన్ని అర్హతలను బట్టి 12,072 మందిని లబ్ధిదారులుగా గుర్తించామని తెలియజేశారు.

935 పొగాకు బేళ్ల కొనుగోలు

మర్రిపాడు(ఆత్మకూరురూరల్): మర్రిపాడు మండలం డీసీపల్లి పొగాకు వేలం కేంద్రానికి బుధవారం గుండెమడకల క్లస్టర్‌కు చెందిన రైతులు 974 పొగాకు బేళ్లు తీసుకురాగా, పది కంపెనీల బయ్యర్లు 935 పొగాకు బేళ్లు కొనుగోలు చేశారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు. కిలో పొగాకుకు గరిష్టంగా రూ.200, కనిష్టంగా రూ.175 ధర లభించింది. 1,56,406 కిలోల పొగాకు అమ్ముడుకాగా రూ.2.27 కోట్ల వ్యాపారం జరిగింది.

వైద్యశాఖలో ఖాళీల భర్తీకి చర్యలు

నెల్లూరు(అర్బన్): జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఎన్‌హెచ్‌ఎం విభాగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టామని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ విధానంలో పీడియాట్రిషియన్–2 (టెలి మెడిసిన్ హబ్ ఆత్మకూరులో ఒకటి, డైస్ సెంటర్‌లో–1) జనరల్ మెడిసిన్‌లో–1 (ఆత్మకూరు జిల్లా ఆస్పత్రి) పోస్టులను భర్తీ చేస్తున్నామన్నారు. అలాగే నెల్లూరు పెద్దాస్పత్రిలో ఖాళీగా ఉన్న న్యూట్రిషన్ కౌన్సిలర్ పోస్టును సైతం భర్తీ చేయనున్నట్లు తెలియజేశారు. ఆయా పోస్టులకు గురువారం నుంచి ఈనెల 15వ తేదీలోపు అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులు, సర్టిఫికెట్లతోపాటు డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. దరఖాస్తులు, ఇతర వివరాలకు ఎస్పీఎస్‌నెల్లూరు.ఏపీ.జీఓవీ.ఇన్/నోటీస్/రిక్రూట్‌మెంట్ అనే వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు.

1,100 కేజీల బియ్యం స్వాధీనం

నెల్లూరు(క్రైమ్): పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలపై సివిల్ సప్లైస్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ప్రత్యేక బృందం బుధవారం దాడులు చేసింది. 1,100 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత అధికారుల కథనం మేరకు.. వెంకటేశ్వరపురం ఇస్లాంపేటలో ఎ.శివరామయ్య నివాసం ఉంటున్నాడు. అతను వినియోగదారుల నుంచి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోసాగాడు. అతడి కదలికలపై సివిల్ సప్లైస్ ఇన్‌చార్జి డిప్యూటీ తహసీల్దార్ జగదీష్‌బాబు నిఘా ఉంచారు. బుధవారం ఆయన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి శివరామయ్య ఇంటిపై దాడి చేశారు. అక్రమంగా నిల్వ ఉంచిన రూ.40,700 విలువచేసే 1,100 కేజీల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని గోదాముకు తరలించారు. నిందితుడిపై 6ఏ, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని నవాబుపేట పోలీసులకు సీఎస్ డీటీ ఫిర్యాదు చేశారు. ఎస్సై కె.తిరుపతయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భవితకు శాపం.. బాల్య వివాహం

బడికి వెళ్లాల్సిన వయసులో కుటుంబ బాధ్యతలు

- కట్టడికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక కసరత్తు
- అనేకచోట్ల అడ్డుకున్న అధికారులు
- వివాహానికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి



బాల్య వివాహం నేరం. దీని వల్ల చాలా నష్టాలున్నాయి. పిల్లల్ని బాగా చదివించి ప్రయోజకుల్ని చేయండి.. అంటూ అధికారులు అవగాహన కల్పిస్తున్నా కొందరిలో మార్పు రావడం లేదు. బడికెళ్లాల్సిన వయసులో బాలికలు పెళ్లి పీటలెక్కుతున్నారు. వివిధ కారణాలతో తల్లిదండ్రులు తీసుకుంటున్న నిర్ణయాలతో నిర్ణీత వయసు నిండకుండానే భార్యగా, తల్లిగా బాధ్యతలను మోస్తున్నారు. ఈ పరిస్థితుల్లో క్రమంగా మార్పు తెచ్చేందుకు అధికార యంత్రాంగం కృషి చేస్తోంది.

సాక్షి ప్రతినిధి, నెల్లూరు: కాలం మారింది. సాంకేతికంగా సమాజం ఎంతో ప్రగతి సాధించింది. బంగారు భవిష్యత్ కోసం యువత చదువులతో ముందుకెళ్తోంది. అవకాశాలను అందిపుచ్చుకుంటూ దూసుకెళ్తోంది. ఇదంతా ఒకవైపు.. కొన్నిచోట్ల మరో కోణం కూడా ఉంది. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లల బాల్యాన్ని కష్టాలమయం చేస్తున్నారు. ముఖ్యంగా బాలికలవి. బరువు తీరుతుందనో.. పేదరికమో.. ఇతర కారణాలో తెలియదు కానీ బాల్యవివాహం వైపు వారిని తీసుకెళ్తున్నారు. ఏమీ తెలియని ప్రాణాలను ముళ్లబాట వైపు నడిపిస్తున్నారు. ఎంత చైతన్యం తీసుకొచ్చినా.. అవగాహన కార్యక్రమాలు చేపట్టినా పలువురిలో మార్పు రావడం లేదు. ఈ విషయాన్ని జాతీయ కుటుంబ సర్వే కూడా తెలిపింది.

'18 సంవత్సరాలు నిండకుండానే బాలికలకు వివాహాలు చేస్తున్నారు. 15 నుంచి 19 సంవత్సరాల మధ్య వయసున్న వారిలో 5 శాతం మంది పిల్లలకు జన్మనివ్వగా, మరికొందరు గర్భంతో ఉన్నారు.' జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో వెల్లడైన విషయం.

అడ్డుకోవచ్చు

గ్రామ స్థాయిలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, ఐసీడీఎస్ సెక్టార్ పరిధిలో సూపర్‌వైజర్, సీడీపీఓ, మండల స్థాయిలో తహసీల్దార్లు, రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు బాల్యవివాహాలు అడ్డుకునే అధికారం ఉంది. ఎవరైనా 1098 ఫోన్ చేసి ఫిర్యాదు ఇవ్వొచ్చు.

ఏడాది	ఎంతమందిని కాపాడారంటే..	ఫ్యామిలీకి అప్పగించింది	హోంలో పెట్టింది
2018	106	101	5
2019	68	66	2
2020	29	29	0
2021	12	12	0
2022	32	31	01
2023	04	03	01

(ఇప్పటి వరకు)

ప్రధాన కారణాలివే..

బాల్య వివాహాలకు ప్రధాన కారణాలు పేదరికం, ఆర్థిక ఇబ్బందులు. ఇంకా మేనరికాలు, వరుడికి ఉద్యోగం ఉంటే వెంటనే అమ్మాయిలకు వివాహం చేసేందుకు తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. అలాగే జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేయాలనుకునే వారు ఆడపిల్లలను ఇంటి వద్ద ఉంచలేక 18 ఏళ్ల లోపే వివాహాలు జరిపించేందుకు సిద్ధపడిన సందర్భాలున్నాయి. చదువుకునే వయసులో చెడు మార్గంలోకి వెళ్తే కుటుంబం పరువుపోతుందనే అపోహతో కొందరు వివాహాలు చేస్తున్నారు. కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒకరు చావు బతుకుల మధ్య ఉన్నా వారి కోరిక నెరవేర్చేందుకు కూడా బాల్య వివాహాలు జరుగుతున్న ఘటనలు అధికారుల పరిశీలనలో వెలుగులోకి వచ్చాయి.

ఎన్నో నష్టాలు

బాల్య వివాహం చేస్తే బాలికలు శారీరకంగా సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అప్పుడే కౌమారంలోనికి అడుగు పెడుతున్న వారికి పెళ్లి చేస్తే శారీరక పరిపక్వత ఆగిపోవడంతోపాటు సంతానం కలిగినా పిల్లలు బలహీనంగా పుడతారని చెబుతున్నారు. సదరు బాలిక కూడా అనారోగ్యానికి గురయ్యే అవకాశముందని అంటున్నారు.

ప్రత్యేక ప్రణాళిక

బాల్య వివాహాలను అరికట్టేందుకు ఇప్పటికే ఐసీడీఎస్ ఇతర శాఖలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే కొందరు అందరి కళ్లుగప్పి వివాహాలు చేసేస్తున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికొచ్చి ఆపేసిన సంఘటనలున్నాయి. బాల్య వివాహాల నిరోధానికి జిల్లాలో సంబంధిత అధికారులు ప్రత్యేక ప్రణాళిక చేపట్టారు. తప్పనిసరి వివాహ రిజిస్ట్రేషన్ చట్టం –2002 అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లాలోని అన్ని రెవెన్యూ డివిజనల్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌ల పరిధిలోని సీడీపీఓలను ఆదేశించారు. గ్రామ, వార్డు స్థాయిలో మహిళా సంరక్షణ కార్యదర్శి ద్వారా తప్పనిసరిగా వివాహ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. పెళ్లికి ముందే వరుడు, వధువు, ఇద్దరు సంతకం చేసిన ఫారం, నివాస ధ్రువీకరణ పత్రాలు, వయసు నిర్ధారణకు ఆధార్, రెండు పాస్‌పోర్ట్ ఫొటోలు, వివాహపత్రికలతో కలిసి దరఖాస్తు చేసుకోవాలి. అలా చేస్తే బాల్య వివాహాలు పూర్తిస్థాయిలో నిరోధించే అవకాశం ఉంది. ఒకవేళ తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పించి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే జైలు శిక్ష, జరిమానా కూడా ఉంటుంది.

కఠిన చర్యలు



బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమే. మా దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందించి అడ్డుకుంటున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నాం. బాల్య వివాహాల నిరోధానికి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నాం. వివాహ రిజిస్ట్రేషన్ చట్టం అమలులో ఉంది.
– సౌజన్య, ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ, నెల్లూరు

రేపు కావలికి సీఎం వైఎస్ జగన్ రాక



ఏర్పాట్ల గురించి ఆరా తీస్తున్న కలెక్టర్ హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే రామిరెడ్డి



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

నెల్లూరు(దర్గామిట్ట): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలి పర్యటన ఖరారైంది. శుక్రవారం ఉదయం 9.35 గంటలకు తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరుతారు. 10.30 గంటలకు కావలిలోని జెడ్పీ హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడ ప్రజాప్రతినిధులను కలిసిన అనంతరం కావలిలోని మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొంటారు. చుక్కల భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు పూర్తి హక్కు కల్పించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కావలి నుంచి హెలికాప్టర్‌లో తాడేపల్లికి వెళ్తారు.

ఏర్పాట్ల పరిశీలన

కావలి: సీఎం పర్యటన నేపథ్యంలో ఉన్నతాధికారులు బుధవారం కావలిలో పర్యటించారు. కలెక్టర్ ఎం.హరినారాయణన్, ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ ఇంటెలిజెన్స్ అధికారి గోపాలకృష్ణ కలిసి కావలిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో హెలిప్యాడ్ పనులను, సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బహిరంగ సభ, పార్కింగ్ ప్రదేశాలను చూసి సెక్యూరిటీ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు, ఆదేశాలిచ్చారు. కార్యక్రమంలో జేసీ కూర్మనాథ్, అడిషనల్ ఎస్పీ హిమవతి, నుడా వైస్ చైర్మన్ టి.బాపిరెడ్డి, కావలి, ఆత్మకూరు ఆర్డీఓలు శీనా నాయక్, కరుణకుమారి, ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ గంగాధర్, డీపీఓ సుస్మిత, డీటీసీ చందర్, డీఎంహెచ్‌ఓ పెంచలయ్య, తహసీల్దార్ కె.మాధవరెడ్డి, కావలి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్ష

సీఎం పర్యటన సందర్భంగా బహిరంగసభకు వచ్చే లబ్ధిదారులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ హరినారాయణన్ తెలిపారు. బుధవారం సభా వేదిక వద్ద గ్యాలరీ ఇన్‌చార్జి తదితరులతో ఆయన సమీక్ష నిర్వహించారు. వేలాదిమంది ప్రజలు ముఖ్యమంత్రి సభకు వస్తున్నందున 40 గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని, ఒక్కో చోట మండలస్థాయి అధికారితో పాటు పదిమంది సిబ్బందిని నియమించామన్నారు. గ్యాలరీకి ఓవరాల్ ఇన్‌చార్జిలుగా జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, డ్వామా పీడీ ఎం.వెంకట్రావును నియమించామన్నారు.

చకచకా ఏర్పాట్లు

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలి పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. హెలికాప్టర్ ల్యాండ్ అవడానికి వీలుగా చుట్టుపక్కల భవనాలపై, స్తంభాలపై జెండాలు ఏర్పాటు చేశారు. వందలాది మంది కార్మికులు మూడు రోజులుగా శ్రమిస్తూ సభావేదిక తదితరాలను సిద్ధం చేస్తున్నారు. ప్రజల కోసం కుర్చీలు ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ కోసం గ్రౌండ్‌ను చదును చేశారు.



పనులు చేస్తున్న కార్మికులు



సభా ప్రాంగణంలో వేసిన కుర్చీలు

ప్రతిష్టాత్మకంగా 'జగనన్నకు చెబుదాం'

- కలెక్టర్ హరినారాయణన్



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): 'జగనన్నకు చెబుదాం' అనే ప్రతిష్టాత్మక కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ కోరారు. నెల్లూరులోని కలెక్టరేట్‌లో ఉన్న తిక్కన ప్రాంగణంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలు తమ సమస్యలపై 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయడం లేదా సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయంలో లేదా ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో నిర్వహించే 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో వినతిపత్రాలు ఇవ్వొచ్చని తెలిపారు. పరిష్కారానికి మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రత్యేక మానిటరింగ్ యూనిట్ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాని వారు, ప్రభుత్వ సేవల సమస్యలకు సంబంధించిన అంశాలపై ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఫిర్యాదు చేసిన వాటికి యూనిక్ ఐడీని కేటాయించడంతోపాటు వినతి ఏ దశలో ఉందని ఫిర్యాదుదారుడికి ఐవీఆర్‌ఎస్ ద్వారా తెలుపుతూ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారన్నారు. ఇంకా ఫీడ్ బ్యాక్ కూడా తీసుకుంటామన్నారు. ఇప్పటికే గ్రామ స్థాయిలో కమ్యూనిటీ సంబంధ సమస్యల పరిష్కారానికి గడప గడపకు మన ప్రభుత్వం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు.

డెంగీపై అవగాహన కల్పించాలి

- డీఎంహెచ్‌ఓ పెంచలయ్య



అధికారులకు సూచనలిస్తున్న డీఎంహెచ్‌ఓ

నెల్లూరు(అర్బన్): డెంగీ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించి, వ్యాధి నివారణకు ఆరోగ్యశాఖ డాక్టర్లు, సిబ్బంది కృషి చేయాలని డీఎంహెచ్‌ఓ పెంచలయ్య సూచించారు. నెల్లూరు సంతపేటలోని జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో సబ్ యూనిట్ల అధికారుల సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ ఈనెల 16న జరిగే జాతీయ డెంగీ డే సందర్భంగా పీహెచ్‌సీల వారీగా అవగాహన ర్యాలీలు నిర్వహించాలని సూచించారు. గ్రూపు మీటింగ్‌లు పెట్టి డెంగీ నివారణ కోసం ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించాలని కోరారు. నెలాఖరులోపు హాస్టల్స్, రెసిడెన్షియల్ పాఠశాలల్లో దోమలు, ఇతర కీటకాల నివారణకు మలాథియాన్ స్ప్రేలు విస్తృతంగా చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డాక్టర్ బ్రిజిత, సబ్ యూనిట్ అధికారులు పాల్గొన్నారు.

బీటెక్ ఫలితాలు విడుదల

అనంతపురం: జేఎన్‌టీయూ (అనంతపురం) బీటెక్ నాలుగో సంవత్సరం రెండో సెమిస్టర్ రెగ్యులర్ (ఆర్–19), సప్లిమెంటరీ (ఆర్–15) పరీక్ష ఫలితాలను వీసీ ప్రొఫెసర్ జింకా రంగజనార్దన బుధవారం విడుదల చేశారు. రెగ్యులర్ పరీక్షలకు 14,508 మంది విద్యార్థులు హాజరుకాగా 13,317 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఫలితాలకు సంబంధించి రీ కౌంటింగ్ ఫొటో కాపీ, చాలెంజ్ వాల్యుయేషన్ నోటిఫికేషన్ జారీ చేస్తున్నామని, గురువారం నుంచి దరఖాస్తు చేసుకోవాలని వీసీ సూచించారు. అలాగే ఈనెల 25 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంబీఏ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలను కూడా ఈ సందర్భంగా విడుదల చేశారు. కార్యక్రమంలో రెక్టార్ ప్రొఫెసర్ ఎం.విజయకుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సి.శశిధర్, డీఏపీ ప్రొఫెసర్ వి.సుమలత, డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్స్ ప్రొఫెసర్ ఈ.కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్‌కు 3,384 మంది హాజరు



చివరి నిమిషంలో పుస్తకాలు తిరగేస్తూ..



విద్యార్థుల వివరాలు పరిశీలిస్తున్న సిబ్బంది



నెల్లూరులో హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థినులు



కాలుకి దెబ్బ తగిలిన యువకుడిని పరీక్ష కేంద్రంలోకి మోసుకెళ్తూ..

నెల్లూరు(టౌన్): పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశం కోసం నిర్వహించే పాలిసెట్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా జరిగింది. మొత్తం 11 సెంటర్లలో పరీక్షను బుధవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 3,785 మంది విద్యార్థులకు గాను 3,384 మంది హాజరయ్యారు. 401 మంది గైర్హాజరయ్యారు. నెల్లూరు నగరంలో జరిగిన 6 సెంటర్లలో 2,257 మంది, కావలిలో రెండు సెంటర్లలో 681 మంది, ఆత్మకూరు డివిజన్‌లో మూడు సెంటర్లలో 446 మంది హాజరయ్యారు. పాలిసెట్ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమార్ తెలిపారు.

1,600 మందితో పటిష్ట బందోబస్తు



వాహనాల పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ

• ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి

కావలి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కావలి పర్యటన నేపథ్యంలో మొత్తం 1,600 మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి తెలిపారు. కావలిలో జిల్లా అధికారులతో కలిసి భద్రతపై ఏఎస్ఎల్(అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ లైజన్)ను ఎస్పీ బుధవారం నిర్వహించారు. తొలుత హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత అధికారులతో చర్చించారు. పూర్తిస్థాయి బారికేడింగ్ ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. రూఫ్ టాప్‌పై ప్రత్యేక దృష్టి సారించి భద్రత పెంచాలని సూచించారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

ఇందుకూరుపేట : కరోనా రక్షక్ కవచ్ అవినీతి వ్యవహారంలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట రాజేష్ తెలిపారు. ఇందుకూరుపేట సచివాలయ పరిధిలో ఈ అవినీతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. స్థానిక సచివాలయ కానిస్టేబుల్ విజయలక్ష్మి, హోమ్‌గార్డ్ కానిస్టేబుల్ ఎస్కె జలీల్, వలంటీర్ సీహెచ్ భరత్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్ లైవ్ :	రూ.140
లేయర్ లైవ్ :	రూ.95
బ్రాయిలర్ చికెన్ :	రూ.240
స్కిన్‌లెస్ చికెన్ :	రూ.266
లేయర్ చికెన్ :	రూ.162

నిమ్మధరలు (కిలో)



పెద్దవి	: రూ.70
సన్నవి	: రూ.40
పండ్లు	: రూ.22

శాస్త్రోక్తంగా అంకురార్పణ

బుచ్చిరెడ్డిపాళెం : మండలంలోని జొన్నవాడలో వెలసిన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అంకురార్పణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత గణపతిపూజ స్వస్తి, పుణ్యాహవచనం, త్రిశూలేశ్వర పూజ, రక్షాబంధన పూజ, దీక్షా స్వీకారం, యమునాపూజ, నవపాలికలలో చతుర్థశౌషది స్థాపన, దేవీదేవత నవగ్రహ అష్టదిక్పాలక, కలశ స్థాపన, దీక్షాహోమం చేశారు. అనంతరం పుట్టమట్టితో అంకురార్పణ జరిపించారు. కార్యక్రమానికి నెల్లూరుకు చెందిన కొండా మల్లికార్జునరెడ్డి–లక్ష్మి, వెంకటరామ్–వైష్ణవి దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, ఈఓ వెంకటేశ్వర్లు, పాలకమండలి సభ్యులు నందకుమార్, రఘురామయ్య, శివకుమార్, సుప్రజ, విమల, విజయమ్మ, పద్మ, కామేశ్వరి, శశిశేఖర్‌శర్మ పాల్గొన్నారు.



అంకురార్పణ చేస్తున్న అర్చకులు

ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ ఆత్మహత్య

నెల్లూరు(క్రైమ్) : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల సమాచారం మేరకు.. నగరంలోని బృందావనం కెనరా బ్యాంకు సమీపంలో ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్ కె.వెంకటహరీష్(37) నివాసం ఉంటున్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. వ్యాపారంలో నష్టాలు రావడంతో అప్పులపాలయ్యారు. ఈ నేపథ్యంలో ఈనెల 9న ఇంట్లోని తన గదిలో కూల్‌డ్రింక్‌లో విషం కలిపి తాగాడు. గదిలో నుంచి ఎంతకీ బయటకు రాకపోవడంతో కుటుంబసభ్యులు తలుపులు పగులగొట్టి చూడగా బెడ్ అంతా వాంతులు చేసుకుని ఉన్నాడు. విషం తాగానని వారికి చెప్పడంతో హుటాహుటిన హరీష్‌ను చికిత్స నిమిత్తం దగ్గర్లోని రామచంద్రారెడ్డి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అపోలో హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ హరీష్ బుధవారం మృతిచెందారు. ఈ మేరకు మృతుని తండ్రి వెంకటసుబ్రహ్మణ్యం సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. శవపరీక్ష నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీఆర్ లా కళాశాలపై విచారణకు ఆదేశం

నెల్లూరు(టౌన్) : వీఆర్ న్యాయ కళాశాలలో జరిగిన అవినీతి అక్రమాలపై ఏప్రిల్ 4న ప్రభుత్వ న్యాయ శాఖకు ఫిర్యాదు చేసినట్లు న్యాయవాది శ్యామ్‌సుందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన ఫిర్యాదుపై స్పందించిన న్యాయశాఖ తక్షణం స్పెషల్ కమిటీని నియమించి విచారించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వారిని ఆదేశించినట్లు చెప్పారు.

మోటార్‌బైక్‌ను ఢీకొన్న కారు

• ఒకరికి తీవ్రగాయాలు

సంగం : మోటార్ బైక్‌ను కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని గాంధీజనసంఘం సమీపంలో నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై బుధవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. దువ్వూరు గ్రామానికి చెందిన బాషా అనే వ్యక్తి మోటార్‌బైక్‌పై టెంకాయలు, సపోటా కాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మండలంలోని గాంధీజనసంఘంలో టెంకాయలు విక్రయించి వస్తుండగా పెట్రోల్ బంకు సమీపంలో హైవేపైకి రాగా ఓ కారు వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొంది. దీంతో బైక్‌పై ఉన్న బాషా రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సహకారంతో 108లో నెల్లూరు వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన కారును పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడిన బాషా

మృతురాలిది మనుబోలు గిరిజన కాలనీ

మనుబోలు : మనుబోలు సమీపంలోని వెంకయ్యస్వామి ఆలయం వెనుక వైపు మంగళవారం రైలు కింద పడి మృతిచెందిన మహిళను స్థానికులు బుధవారం గుర్తించారు. మృతురాలు మనుబోలు గిరిజన కాలనీకి చెందిన గొడుగు ప్రమీలమ్మ(52)గా గుర్తించారు. వారం రోజులుగా ప్రమీలమ్మ మతిస్థిమితం లేని విధంగా ప్రవర్తిస్తోందని, ఈ క్రమంలో రైలు కింద పడి మృతిచెంది ఉంటుందని భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

కేతంరెడ్డిపై దాడికి యత్నం

నెల్లూరు(క్రైమ్) : జనసేన నేత కేతంరెడ్డి వినోద్‌రెడ్డిపై బుధవారం దాడి యత్నం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మినీబైపాస్ మిలీనియం సబ్‌స్టేషన్ పక్కనే సర్వేపల్లి కాలువపై నిర్మాణంలో ఉన్న వంతెన వద్ద బుధవారం కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ఓ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడుతుండగా ఓ వ్యక్తి రాయితో దాడికి యత్నించి అక్కడి నుంచి పరారయ్యాడు. మరో వ్యక్తి పరారయ్యే క్రమంలో పక్కనే ఉన్న సర్వేపల్లి కాలువలో దూకేశాడు. జనసేన కార్యకర్తలు అతన్ని పట్టుకుని దేహశుద్ధి చేశారు. సమాచారం అందుకున్న బాలాజీనగర్ ఇన్‌స్పెక్టర్ రాములు నాయక్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని అక్కడున్న వారిని చెదరగొట్టారు. జనసేన కార్యకర్తల దాడిలో తీవ్రగాయాలపాలైన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు ఆరాతీస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■6 నెలల్లో 10th, ఇంటర్, BA, B.Com, B.Sc, BCA, BBA, MCA, MSC, MCom, MA, Diploma, B.Tech. Contact: 80080 10144. [NA-5146]

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT, B.Tech, Diploma, MA, M.Com, M.Sc, MBA, MCA Regular/lateral entry. 9381287629 [T-4267]

HOME TUTION

■I to X ఇంటర్, EAMCET, JEE Mains IIT & NEET లకు మీ ఇంటి వద్ద / మా వద్ద సీనియర్లచే 100% ర్యాంకు గ్యారంటీ శిక్షణ. శ్రీ చరణ్ IIT & NEET అకాడమి. 99635 18004. [NA-22012]

REAL ESTATE

HOUSE FOR SALE

■20 లక్షలకే ఇండిపెండెంట్ ఇల్లు గవర్నమెంట్ ఆమోదం పొందిన స్థలము నందు బంగారుపేట వెంకటగిరి వద్ద మోడల్ హౌస్ సిద్ధంగా ఉన్నది ✆ 6305919944 [T-4272]

■నెల్లూరు హరనాథపురం అగ్రికల్చర్ యూనివర్సిటీ దగ్గర 44 అం॥ కట్టుబడి కలిగి గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 27 Duplex Houses అతి తక్కువ రేటుకు అమ్మబడును. సంప్ర: 70369 59040. [N-785439]

LAND FOR SALE

■నెల్లూరు, తోటపల్లి గూడూరు, మహాలక్ష్మీపురం సెంటర్ (కోడూరు-1)కు అతి దగ్గరలో 10 1/2 ఎకరాల కాలువ పారుదల గల మాగాని పొలం అమ్మబడును. సెల్: 98497 33337. [NA-5536]

■ముత్తుకూరు రోడ్డు కాకుపల్లి సెంటర్ దగ్గరలో 25 సెంట్లు భూమి ఒక ప్లాటు ధరకే అమ్మబడును.(గెస్ట్‌హౌస్ కట్టించి ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి: 70362 31356. [NA-22037]

■తిరుపతి జిల్లా, చిల్లకూరు (మం), మోమిడి (గ్రా)లో 23 ఎకరాల ఆక్వా లాండ్స్, 8 ఎకరాల మాగాణి భూమి అమ్మబడును. ✆ 9640360796, 9390591076 [T-774008]

PLOT FOR SALE

■కొత్తకాలువసెంటర్(రాధాకౌంటీ)నందు తూర్పు పడమర ప్లాట్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, లైటింగ్, మంచినీటి పైపులైను, 40, 60 అడుగుల రోడ్లు, NUDA, RERAఅప్రూవ్డ్‌తోకట్టుబడికిసిద్ధంగా ఉన్న ప్లాట్లు కలవు. 98498 78875, 95020 06881. [NA-10546]

TO-LET

■మైపాడు గేటు దగ్గర లక్ష్మీనగర్‌లో 4 బెడ్ రూమ్‌లు కలిగిన డూప్లెక్స్ ఇల్లు అద్దెకు కలదు. వివరాలకు సంప్రదించండి. సెల్: 99892 44435. [N-785440]

■నెల్లూరు రమేష్‌రెడ్డి నగర్‌లో 4 అంతస్తుల బిల్డింగ్ (10,300 Sqft) హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు, లాడ్జీలకు బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 83095 94994, 0861-2300666. [N-785321]

SERVICES

■హోటల్ వి.ఆర్.గ్రాండ్ ఇన్: మా వద్ద వెజ్& నాన్ వెజ్, ఇండియన్, చైనీస్, తందూరి, బిరియాని, పుల్కాలు, బటర్‌నాన్, మీల్స్, ఆన్‌లైన్ కలదు. నెల్లూరు. 87123 32959, 0861 2332959. [N-1226146]

BUSINESS OFFER

■ద్వారక ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

GOLD FINANCE

■బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999. [B-781970]

■వివిధ తాకట్టు సంస్థలు, బ్యాంకులు నుండి బంగారు నగలు విడిపించి అమ్మి రొక్కం ఇప్పించబడును. బంగారు నగలు హోల్‌సేల్ రిటైల్‌తో సరఫరా చేయబడును. ఫోన్: 77290 47122 [V-5917]

HEALTH CARE

■ఆయుర్వేద వైద్యం : షుగర్, ఆస్తమా, తలనొప్పి, జాయింట్‌పెయిన్స్, నోటి సమస్యలు, చర్మ సమస్యలు, రక్త సమస్యలు, ఆర్గానిక్ కిరాణా ప్రొడక్స్ 20% డిస్కౌంట్. ఫోన్: 90632 00926 [V-2565]

WANTED

■Wanted Pre School Center head incharge and teachers. First cry intellitots pre school, Ramji Nagar 4 line. Nellore. Ph: 73961 41343, 78421 41343. [NA-22067]

■Wanted Female Telecallers for Banking Process. Nellore. Fixed Salary. Only married womens. Further details Contact: 79979 21150. [N-1189459]

■Wanted Female Teachers to Teach 1st - 6th Classes for All subjects. English Fluency is must. Sal: 8k-15k. Work at Podalakur Road, Nellore. 91105 02560. [NA-2470]

■Work from Home at Jayaho India, Tab Provided Qul : Any Degree Pass or Fail Through. S.D. Academy. Interview : 13-5-23 ✆ 98496 50382, 73065 51313 [O-785205]

■Wanted Lady Accountant. Qlf: Any Degree with Knowledge in Tally. Contact: Dr. Andal's Lakshmi Fertility Centre, Pogathota, Near S2 Cinema Theatre, Nellore.Ph:99088 54316, 0861 2328914. [NA-2473]

■3DR CAREER GUIDENCE నందు జాబ్ చేయుటకు అనుభవజ్ఞులు అయిన లేడీ టెలికాలర్స్ కావలెను. Q : డిగ్రీ. మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలదు. 79890 10987, పొగతోట, నెల్లూరు. [N-1189308]

■కనకదుర్గవెహికల్ ఫైనాన్స్ నందు పని చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. నెల్లూరు టౌన్ లోకల్ ఉండేవారికి మరియు బుచ్చి లోకల్ వారికి ప్రాధాన్యత. 98854 44618, 91000 77120. [NA-22051]

■KVS Water World Showroom, Nellore నందు పనిచేయుటకు Lady Computer Operators, Telecallers కావలెను. Good Salary & Commissions. 72072 22022, 89778 89779. [NA-11435]

■ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786243]

■ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 90631 32743 [G-786246]

■మీ మీ ప్రాంతాలలో ఇంటివద్దనే ఉండి ప్రముఖ కంపెనీలో పార్ట్ / ఫుల్ టైం గా పనిచేయుటకు డిగ్రీ / డిప్లొమోచేసి స్మార్ట్‌ఫోన్ గల స్త్రీ/పు లు సంప్ర॥ ✆ 81258 15564, 94922 76504 [O-785202]

■మా ఆఫీస్‌లో పని చేయుటకు టెలికాలర్స్ + మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 99631 84915. [N-785442]

■తిరుపతి నందు గల మా సంస్థలో పని చేయుటకు మేనేజర్ కావలెను. అనుభవం కల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి. సెల్: 98493 94878. [N-1189465]

■నెల్లూరులోని ప్రముఖ షోరూం నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, System Work (Female) కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 90324 99968. [N-1189463]

■మార్కెటింగ్‌లో ఉద్యోగ అవకాశాలు, ఖాళీలు: 30,M/F,జీ:11వేలు,ఇన్సెంటివ్స్:4000 - 70,000. 2 వీలర్, డ్రైవింగ్ లైసెన్స్ ఐచ్ఛితం. పొగతోట, నెల్లూరు. 79012 52386, 77020 19429. [N-785317]

■నెల్లూరులోని ప్రముఖ షోరూం నందు పని చేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, System Work (Female) కావలెను. వివరాలకు సంప్రదించండి. సెల్: 90324 99968. [N-1189463]

■ప్రముఖ లైఫ్ ఇన్సూరెన్స్ కం॥ లి॥ నెల్లూరు అడ్వైజర్స్, అసోసియేట్ మేనేజర్స్ కావలెను. జీ: 20-70వేలు. వయస్సు: 35-65 సం॥. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రాధాన్యత. 76809 24379. [N-1226043]

■విలేకరులు కావలెను: ఉదయవాణి టివి, విజ్ఞాన్ పత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబరు : 83176 44367. [N-1231411]

■నెల్లూరు టౌన్‌లో కూలింగ్ వాటర్ ప్లాంట్ నందు వాటర్ క్యాన్లు డెలివరి చేయుటకు ఆటో డ్రైవర్లు, హెల్పర్లు కావలెను. జీ: 12000 - 15000. ఉచిత వసతి కలదు. 91820 09306. [NA-22066]

■Nellore&TPT ప్రముఖ కార్పొరేట్ సంస్థ నందు మంచి అనుభవం కలిగిన యువతీ యువకులు కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్ + కమీషన్ కలదు. 79979 92979, 95730 28377. [NA-10548]

■నెల్లూరు మినీ బైపాస్ రోడ్డు, TDP ఆఫీసు ఎదురుగా HPCL పెట్రోల్ బంకులో పని చేయుటకు బాయ్స్ వెంటనే కావలెను. జీతం: 12000/-. సెల్: 89199 23469, 83418 28889. [NA-22028]

■ఫెయిత్ డా॥ రమణి BPT, MIAP, 10th చదివిన అమ్మాయిలు, ఫిజియో అసిస్టెంట్లుగా, ఆయా కావలెను. మధురా స్వీట్స్ ఎదురు వీధి, బృందావనం 2వ వీధి, నెల్లూరు. 92464 65433. [NA-22025]

■నెల్లూరులోని ప్రముఖ వాటర్ ప్లాంట్ నందు వాటర్‌క్యాన్లు డెలివరి చేయుటకు ఆటో డ్రైవర్లు ఇద్దరు కావలెను. జీతం: 15000/-. నిజాయతీగా పని చేసే వారు సంప్రదించండి: 83286 66341. [NA-5567]

■భవాని ఫిల్లింగ్ స్టేషన్, పెట్రోల్ బంక్, వనంతోపు సెంటర్ నందు పని చేయుటకు యువతీ / యువకులు కావలెను. వివరాలకు సంప్ర: 94409 61224, 92855 50555. [NA-5148]

■భారత్ పెట్రోలియం కార్పొరేషన్ MAK లూబ్రికెంట్స్ డిస్ట్రిబ్యూటర్. Tally బిల్లింగ్ & అకౌంట్ చేయుటకు 3 & 4 సం॥ అనుభవము ఉన్న ఫిమేల్ కావలెను. 80089 08511. [NA-5579]

■ప్రముఖ Youtube ఛానెల్ & హిమక్రీమ్ ఐస్‌క్రీమ్ షాపులోపనిచేయుటకు స్త్రీ/పురుష MBA (మార్కెటింగ్). డిగ్రీ & అనుభవం ఉన్న వారు కావలెను. జీ: 15k - 25k + TA + DA ఫ్రీ. 78010 34111. [NA-22062]

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1190691]

■మా కంపెనీ నందు మీ ఇంటి వద్ద నుండి పని చేయుటకు పార్ట్/ఫుల్ టైమ్ టెలికాలర్స్ & టీమ్‌లీడర్స్ కావలెను. జీతం: 15-30వేలు, బైక్, కారు, హౌస్, ట్రావెల్ ఎలవెన్స్ ఇవ్వబడును. 8639110904 [G-786239]

■ముత్తుకూరు ప్రవంతి హోటల్‌లో పనిచేయుటకు టిఫిన్ చేయుటకు వచ్చిన (ఇడ్లీ+వడ+పొంగలి) లేడీ కావలెను. ఫుడ్+రూమ్ ఫ్రీ, జీతం: 15వేలు. 9490319998, 8309915445 [G-7023]

■VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP, Dr., Q: 5th - డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd. Ph: 7995365999 [HA-143]

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం, జీ: 18K ఏజెంట్ కమీషన్ 3K. Ph: 9848571888 [H-793424]

■నెల్లూరు నగరంలో ఇంట్లోనే ఉండి ఇంటిపని చేయుటకు "ఆడ మనిషి" కావలెను. వసతి కలదు. భార్యాభర్తలు అయినచో భర్త బయట తన డ్యూటీ చేసుకొనవచ్చును. ఫోన్:7075332799, 8813591875. [H-781589]

■సేల్స్‌మెన్,బిల్లింగ్ సెక్షన్ స్టాఫ్: నెల్లూరు ప్రముఖ జ్యూయలరీ షోరూంలో పని చేసేందుకు ఇంటర్ చదివి,35సం.లోపుఅనుభవంఉన్న/లేకున్న సేల్స్ మెన్, బిల్లింగ్ సెక్షన్‌కు కావలెను. మంచి జీతం+ ఇన్సెంటివ్స్. 93921 93680, 0861-2308440. [NA-2472]

■నెల్లూరు, గూడూరు, ఇందుకూరుపేట, అల్లీపురం, ముత్తుకూరు,ఉదయగిరి, సంగం,శ్రీకాళహస్తి,తిరుపతి ప్రాంతాలలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ & నెల్లూరుటౌన్ లేడీ టెలీకాలర్స్, (ఫైనాన్స్ లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత). టీమ్ లీడర్స్, డ్రైవర్ కమ్ ఆఫీస్ బాయ్ కావలెను. ఫోన్ : 9392915938, 9392915947. [HA-149]

■కావలెను : మోహన్‌రెడ్డి జ్యూయలర్స్‌లో వెండి కౌంటర్‌లో పని చేయుటకు మహిళలు మాత్రమే కావలెను. వెండి సేల్స్, కంప్యూటర్ బిల్లింగ్, అకౌంట్స్‌లో అనుభవం కలిగిన మహిళలు కావలెను. లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. సంప్రదించవలసిన చిరునామా: మోహన్‌రెడ్డి జ్యూయలర్స్, కాకర్లవారి వీధి, చిన్నబజార్, నెల్లూరు. వివరాలకు సంప్రదించండి : 98661 91325. [NA-3875]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి రోజు క్లాసిఫైడ్స్ సాయంత్రం 3 గంటల వరకు మాత్రమే తీసుకొనబడును. ఆ పైన పంపిన ప్రకటనలు ప్రచురించబడవు.